జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఆదిలాబాద్
మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్
బుధవారం | 1 | జనవరి | 2025 ◆ పేజీలు : 7



## ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు
# నూతన సంవత్సర శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

*ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి)*

నూతన సంవత్సరాన్ని పురస్క రించుకొని జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 2025 వ సంవ త్సరం ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబం ఆనందం తో గడపాలని, జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో

మిగతా 2 లో...






## విద్యార్థుల భవిష్యత్తు...
# ఉపాధ్యాయుల చేతిలో ఉంది...

**విద్యార్థులను ఉన్నత శిఖరాలను చేర్చే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

*ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి)*

విద్యార్థుల భవిష్యత్తు ఉపా ధ్యాయుల పైనే ఉందని వారిని మంచి మార్గంలో నడిపేందు కు, ఉన్నత శిఖరాలకు చేరుకునేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఇంటర్ విద్యార్థుల కొరకు రూ పొందించిన అభ్యాస దీపికలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆరోగ్యకళాశాలలో భాగంగా మంగళవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశం మందిరంలో ఇంటర్ విద్యార్థులకోసం రూపొందించిన అభ్యాస దీపికలను ఆవిష్కరించి, కళాశాల ప్రిన్సిపల్స్, లెక్చరర్ల కు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మూడు అంశాల పై చ ర్చించారు డ్రగ్స్, విద్యార్థుల ఆత్మహత్య మరణాలు, కళా శాలల్లో టెలి –మనస్ ప్రోగ్రాంలపై చర్చించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయుల పైనే ఉందని వారిని మంచి మార్గం లో నడి పేందుకు , ఉన్నత శిఖరాలకు చేరుకొనేలకృషిచేయాలనీ ఆన్నారు.విద్యార్థుల్లో మంచి ఆరోగ్య అలవాట్లను, మార్పు కొరకు ఆరోగ్య పాఠశాల,

మిగతా 2 లో...

## ఇసుక అక్రమ రవాణా పై
# కఠిన చర్యలు

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



*నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):*

జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఇసుక డంప్ నుండి మాత్రమే ఇసుక తీయడం జరుగుతుందని, ఈ డంప్ సి.సి. కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందని, చెక్ పోస్టుల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం చింతపల్లి వేబ్రిడ్జ్ నుండి 328 ట్రిప్పులలో 1 వేయి 812 మెట్రిక్ టన్నుల ఇసుకను 47 వేల 468 రూపాయలకు విక్రయించడం జరిగిందని, కొల్లూర్ వద్ద

మిగతా 2 లో...

## ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ సత్వర న్యాయం జరుగుతుందనే భరోసా కలిగించాలి..

**చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారి పట్ల కఠినముగా వ్యవహరించాలి**

**రామగుండం పోలీస్ కమిషనర్ ఐపిఎస్ శ్రీనివాస్**



*బెల్లంపల్లి, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)*

ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల పోలీసులు కఠినముగా వ్యవహారించాలని రామగుండం పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మందమర్రి సీఐ ఆఫీస్, పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం శ్రీనివాస్ ఐపిఎస్.,ఐజి మంచిర్యాల డీసీపీ తో కలిసి తనిఖీ చేశారు. మందమర్రి పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కి పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా

మిగతా 2 లో...

## అసాంఘిక కార్యకలాపాలకు
# పూర్తిగా అడ్డుకట్ట వేశాం ...

**మాదకద్రవ్యాలు, గంజాయి, లాంటి వాటిని అరికట్టే దిశగా జిల్లా పోలీసుల పనితనం**

**హత్యలు, నేరాలు, కేసుల తగ్గుముఖం**

**నేరస్తులు చేసిన నేరాలను కనుగొని, పూర్తి చేయడంలో కీలకపాత్ర**

**సైబర్ క్రైమ్ బ్రాంచ్ ద్వారా బాధితులకు సత్వరమే తగిన న్యాయం**

**నేరస్తులకు పెరిగిన శిక్షల శాతం**

**వార్షిక నేర నివేదిక సమావేశం లో వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్**




*ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి)*

20204వ సంవత్సరం పూర్తిగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం జరిగిందని మాదకద్రవ్యాలు గంజాయి లాంటి వాటిని అరికట్టే దిశగా పోలీసులు ముందడుగు వేశారని హత్యలు నేరాలు కేసులు పూర్తిగా దగ్గుముఖం పెట్టాయని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం స్పష్టం చేశారు నేరస్తులు చేసిన నేరాలను కనుగొని పూర్తి చేయడంలో జిల్లా పోలీసులు కీలక పాత్ర

## ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి...)

సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. నూతన సంవత్సరంలో సరి కొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆ కాంక్షలతో ముందుకు సాగాలని మరింత పట్టుదల, కృషి తో తో విజయాలను కైవసం చేసుకోవాలని ,నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపు నుందించే సంవత్సరం కావాల ని ఆకాంక్షించారు.నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1వ తేదీన ఉదయం 10.00 గంటల నుండి 12.00 గం టల వరకు తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పేందుకు అధికారులు, తదిత రులు బొకేలు, పుష్పగుచ్ఛాలకు బదులు పేద విద్యార్థుల కు ఉపయోగ పడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర సామగ్రి ఇవ్వాలని , వా టిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణా పై కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

ఉన్న 3 వేబ్రిడ్జ్ లనుండి 78 ట్రిప్పులలో సుమారు 2వేల 340 మెట్రిక్ టన్నుల ఇసుకను 8 లక్షల 77 వేల 500 రూపాయలకు విక్రయించడం జరిగిందని, ఒక టిక్కర్లో దాదాపు 80 మెట్రిక్ టన్నుల ఇసుక ఉంటుందని, అంతకు మించి ఉన్నట్లయితే అన్ లోడింగ్ చేయడం జరుగుతుందని, ఒక కిలో ఇసుక కూడా నిబంధనలకు మించి లోడింగ్ చేయడం జరుగలేదని తెలిపారు. ఓవర్ లోడ్ తో ఇసుక తరలిస్తున్న అంశంలో 20 28 సంవత్సరంలో 82 కేసులు నమోదు చేసి 10 లక్షల 77 వేల 120 రూపాయలు, 2024 సంవత్సరంలో 4 కేసులు నమోదు చేసి 2 లక్షల 12 వేల 860 రూపాయలు జరిమానా రుసుము వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఒక లారీ పట్టుబడినట్లయితే 1 లక్ష రూపాయలు, ట్రాక్టర్ అయితే 25 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. 2028 సంవత్సరంలో 1989 ట్రిప్పులలో తరలిస్తున్న 556 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 16 వేల 680 రూపాయలు, 2024 సంవత్సరంలో 686 ట్రిప్పులలో తరలిస్తున్న 2 వేల 744 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 74 వేల 88 రూపాయలు జరిమానా వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఇసుక డంప్, తరలింపు, వివరాల నమోదు వంటి అన్ని అంశాలు పారదర్శకంగా జరుగుతున్నాయని, (ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఇసుకను నిబంధనలకు లోబడి తరలించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎక్కడైనా ఇసుక అక్రమంగా తరలించినట్లయితే తెలిస్తే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించవచ్చని, తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, చెన్నూర్ మడలం అక్కెపల్లి, నెన్నెల మండలం ఖర్జి ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ల ద్వారా జిల్లాలోని స్థానిక అవసరాలకు ఇసుకను వినియోగించడం జరుగుతుందని తెలిపారు. వార్తాపత్రికలు, న్యూస్ ఛానళ్ళలలో ఇసుక అక్రమ రవాణాపై వివిధ కోణాలలో వార్తలు వస్తున్నాయని, ఒక్కసారి ప్రజలలోకి వెళ్ళిన వార్తను తిరిగి తీసుకోలేమని, పాత్రికేయులు బాధ్యతగా వ్యవహరించి ఈ అంశంపై నిజనిర్ధారణ చేసుకొని, పూర్తి ఆధారాలతో వార్తలు ప్రచురించాలని / ప్రసారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ సత్వర న్యాయం జరుగుతుందనీ భరోసా కలిగించాలి

(మొదటి పేజీ తరువాయి...)

పిటిషన్ మేనేజ్మెంట్ లో అప్లోడ్ చేసి రిసిప్ట్ ఇవ్వాలని వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లోని లాక్ అప్ రూమ్, రైటర్ రూమ్, రికార్డ్స్ రూమ్ పరిశీలించారు. అనంతరం సర్కిల్, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రత నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత మనందరి బాధ్యతని, ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని షీటర్లపై, ట్రబుల్ మాంగర్స్ పై ప్రత్యేక నిఘా పెట్టాలని, ముఖ్యంగా పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, ప్రజలు సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చినప్పుడు వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలి అని సూచించారు. ప్రజలు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఎలాంటి సమస్య, సందేహాలు, సలహాలు, సూచనలు అడిగేలాగా ప్రజలకు వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు విధులు నిర్వర్తించాలి అన్నారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ తోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉంది..

(మొదటి పేజీ తరువాయి...)



కళా శాల రూపొందించడం జరిగిందనీ, ఆరు సూత్రాల పై అవగా హన కల్పించి , విద్యార్థులు ప రీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించేందుకు , పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా సజావుగా పరీక్షలు వ్రాసేందుకు , విద్యార్థుల యొక్క భవిష్యత్ ను తీర్చిదిద్దేందుకు ప్రణాళిక ప్రకారం అభ్యాస కరదీపికలు అర్థమయ్యేలా వివిధ ప్రిన్సిపల్స్, లెక్చరర్ల సహాయంతో రూ పొందించడం జరిగిందని అ న్నారు. కళాశాలలకు విద్యార్థులు రోజూ వచ్చేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాల ని, గైర్హాజర్ కాకుండా చూడాలని, గైర్హాజర్ అయిన విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైతే హోమ్ విసిట్ చే యాలనీ ఆన్నారు. ఎబిసి లుగా ఏర్పాటు చేసి విద్యార్థుల ను అడాప్ చేసుకొని , రివిజన్ లో, ప్రత్యేక తరగతులలో ఈ కరదీపికలు ఉపయోగించి అభ్యాస సామర్థ్యాలను పెంపొం దించాలని ఆన్నారు. ఈ సంద ర్భంగా వివిధ సబ్జెక్టుల పై తె లు గు, హిందీ, మ్యాథ్స్, కెమిస్ట్రీ, ఇంటర్నెట్, ఫిజిక్స్, చరిత్ర, తదితర వాటి పై అభ్యాసకర దీపికలు రూపొందించిన ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ లతో రూపొందించిన తీరును వారి మాటల్లోనే తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధి కారి సి.రవీందర్, ప్రిన్సిపాల్ లు జే.గణేష్ కుమార్, కే.విఠల్, బి.భాగవండ్లు, కే.సుదర్శ న్, ఏస్.సూర్యప్రకాష్, బి.శంకర్, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సి పాల్ లు, లెక్చరర్లు, సబ్జెక్టు రి సోర్స్ పర్సన్ లు, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా అడ్డుకట్ట వేశాం ...

(మొదటి పేజీ తరువాయి...)




పోషించారని సైబర్ క్రైమ్ బ్రాంచ్ ద్వారా బాధితులకు స్వచ్ఛమైన సత్వరమే తగిన న్యాయం జరిగిందని, నేరస్తుల కు శిక్ష శాతం పెరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. వార్షిక నేరనివేది క సమావేశంలో జిల్లా ఎస్పీ గౌ స్ ఆలం వివరాలు వెల్లడించా రు. మంగళవారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వార్షిక నేర నివేదిక పాత్రికా వి లేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ జిల్లా లో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అ డ్డుకట్ట వేయడంలో జిల్లా పోలీ సులు యంత్రాంగం సఫలీకృతమైనట్టు తెలిపారు. అదే విధం గా జిల్లా వ్యాప్తంగా నమోదైన కేసులు, నేరాలు, హత్యలు త గ్గుముఖం పట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా మాదకద్రవ్యాలను, గంజాయిని అదుపు చేయడం లో జిల్లా పోలీసులు ముందుం టూ ఘననీయంగా ప్రగతిని సాధించినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా సైబర్ నేరగాళ్ల ద్వారా బాధింపబడిన బాధితులు పోగొట్టుకున్న డబ్బును తిరిగి అందించడంలో సైబర్ విభాగం కీలక పాత్రను పోషించినట్లు తె లిపారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పటికీ రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారి సం ఖ్య తగ్గుముఖం పట్టణంలో జిల్లా పోలీసుల పనితీరు కనబ డుతుందన్నారు.

### జిల్లా పోలీసుల ద్వారా ప్రజల చేరువలో చేసిన కార్యక్రమాలు

జిల్లాలో పోలీసులు మీకోసం అంటూ ప్రజలకు చేరువ అ య్యేందుకు ప్రత్యేక సేవా కార్య క్రమాలు నిర్వహించినట్లు ఎస్పి వివరించారు. మారుమూల ఆదివాసి గిరిజన గ్రామ ప్రజలకు వైద్య సదుపాయాల అందజే యడానికి గుడిహత్నూర్ మం దలం సూర్యగుడ గ్రామంలో, గాదిగూడ మండలం ఝరి గ్రా మంలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రక్తహీనతతో జిల్లా ప్రజలు బాధపడుతున్న సమ యంలో పోలీసు ఫ్లాగ్ డే సంద ర్భంగా మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేసి 275 యూనిట్ల రక్తాన్ని జిల్లా బ్లడ్ డొ నేషన్ క్యాంపుకు అందజేయ డం జరిగిందని అన్నారు. జిల్లా లోని ఆదివాసి, గిరిజన యువ త, ఇతర వర్గాల వారు అభి వృద్ధి చెందాలనే లక్ష్యంతో ప ట్టణంలో మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసి 325 మంది అభ్యర్థులకు సెక్యూరిటీ విభాగం లో ఉద్యోగాను కల్పించడం జరిగిందని చెప్పారు. యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తూ జాతీయస్థాయికి ఎదగాలని, వాలీబాల్ జిల్లా స్థాయి టోర్నమెంటు నిర్వహించి 80 జట్లు పాల్గొనే విధంగా మొదటి, ద్వి తీయ, తృతీయ బహుమతు లను అందజేసి ప్రోత్సహించ డం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా పట్టణాలకు దూ రంగా నివసించే ఆదివాసి గిరి జన యువతకు 10 క్రికెట్ కిట్లను, 50 వాలీబాల్ కిట్లను, 50 ఫుట్బాల్ కిట్లను అందజేసి ప్రో త్సహించడం జరిగిందని అ న్నారు. గాదిగూడ మండలం లోని పలు గిరిజన గ్రామాల ప్ర జలకు 350 బ్లాంకెట్లను పంపి ణీ చేసి శీతాకాలంలో అందజే యడం జరిగిందని అన్నారు.

### జిల్లాలో టాస్క్ ఫోర్స్ ద్వారా నమోదైన పలు కీలకమైన కేసులు, వాటి వివరణ.

జిల్లాలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది కూడా చురుకుగా పని చేస్తుంద ని, ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ అవినీతి అక్రమా లను అరికడుతుందని అన్నారు. ఆరు నకిలీ విత్తనాల కేసు లు నమోదు చేసి, 12 మందిని అరెస్టు చేయడం జరిగిందని, రూ 10,39,285/- విలువగల విత్తనాలు స్వాధీనం చేసుకోవ డం. జరిగిందని అన్నారు. జి ల్లాలో 77 గాంజా కేసులు న మోదు చేయడం ద్వారా, 152 వ్యక్తులపై కేసు నమోదు చేస్తూ వారి వద్ద నుండి 1044 కేజీ ల గంజాయి స్వాధీనం చేసుకుని, దాని విలువ బహిరంగ మార్కెట్ లో 2,24,64,550/- గా ఉం డవచ్చని పేర్కొన్నారు. రాయితీ బియ్యాన్ని అక్రమంగా తరలి స్తున్న నిలువ చేసిన 25 కేసుల ను నమోదు చేసి 45 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 1591 క్వింటల్ల రాయితీ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవ డం జరిగిందని, దాని విలువ 26,65,395 లు ఉంటుందని, 98 పేకాట కేసులను నమోదు చేస్తూ 572 మంది వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 11,97,790/- రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగిం దని అన్నారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా రెండు ఆమ్స్ ఆక్ట్ (అక్రమ ఆయుధాల) కేసులను నమోదు చేస్తూ 13 మందిని అ రెస్టు చేసి వారి వద్ద నుండి 4-(7.65ఎంఎం) పిస్టల్లను, 8- మ్యాగజైన్ లను స్వాధీనం చే సుకోవడం జరిగిందని అన్నా రు. గుట్కా 78 కేసులను న మోదు చేసి 123 మందిని అ దుపులోకి తీసుకొని దాదాపు వారి వద్దనుండి రూ 1,86, 7 7, 510/- గుట్కుకైన స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా క్రికెట్ బెట్టింగ్ రెండు కేసులు, ఇసుక మాఫియా ఏడు కేసు లు, వ్యభిచారం 5 కేసులు, న మోదు చేయడం జరిగిందని తె లిపారు. సైబర్ ద్వారా ఈ సంవత్సరం 108 ఫిర్యాదులు రాగా వాటిని ఎఫ్ఐఆర్ గా బదిలీ చేసి సైబర్ క్రైమ్ ద్వారా 32, 28,674/- రూపాయలను ఫ్రీజ్ చేసి తిరిగి బాధితులకు అందజేయడం జరిగిందని అన్నారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా బా ధితులు పోగొట్టుకున్నటువంటి 1969 ఫిర్యాదులు రాగా వాటి లో 546 మొబైల్ ఫోన్ లను తిరిగి వారికి అందజేయడం జరిగిందని అన్నారు. డయల్ 100 ద్వారా ఈ సంవత్సరం 17,086 ఫోన్ కాల్స్ రాగా వాటన్నింటినీ సుమారుగా ఏడు నిమిషాలలో సంఘటనా స్థలా లకు చేరుకుని పరిష్కరించడం జరిగిందని తెలిపారు. వీటితో పాటు ఆదిలాబాద్ జిల్లాను ప్రశాంతంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్త కుండా జిల్లా పోలీస్ యంత్రాం గం 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించ డం జరిగిందని తెలిపారు. గడి చిన పార్లమెంటు ఎలక్షన్లలో ఎ లాంటి చిన్న అవాంఛనీయ సం ఘటన కూడా చోటు చేసుకో కుండా ప్రశాంత వాతావరణం లో పూర్తి చేయడం జరిగిందని, ఈ ఎలక్షన్ల లో దాదాపు 68 ల క్షల నగదు 3200 లీటర్ల మ ద్యం స్వాధీనం చేసుకుని 223 మద్యం కేసులను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అడవుల జిల్లా ఆదిలాబాద్ లో ఆదివాసీలతో మమేకమై ఆదివాసీలు పోలీసుల సత్సం బంధాలను మెరుగుపరచుకుంటూ మెడికల్ క్యాంపులను స్పోర్ట్స్ మీట్లను బ్లాంకెట్ల పంపి ణీ లాంటివి నిర్వహిస్తూ ఆది వాసీల ను ఎప్పటికప్పుడు చై తన్య పరిస్థితి అభివృద్ధికి పాటుపడేలా అవగాహనను క ల్పించడం జరుగుతుందన్నా రు. జిల్లాలో వరదలు విపత్కా ల సమయాలలో సత్వర సహాయం కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం తో డిడిఆర్ఎఫ్ బృం దాన్ని స్థాపించి వారికి హైదరా బాద్ నందు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలచే శిక్షణను అందించి నిష్ణాతులుగా తీర్చిదిద్దడం జరిగిందని, ఎలాంటి వరదల సమ యంలో ఆపత్కాల సమయం లో విపత్తుల సమయంలో సత్వర ఆస్తి ప్రాణనష్టం కాకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై ఉంటుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో అద నపు ఎస్పీ బి సురేందర్ రావు, డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేం దర్, సిఐలు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఆదివాసులను వంచించాయి





**–స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఆ రెండు పార్టీలకు గట్టి ఎదురు దెబ్బ**

**–బోథ్ పలు గ్రామాల పటేళ్లు, గ్రామ పెద్దలు కాంగ్రెస్లో చేరిక**

**–బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్**

*బోథ్, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి )*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ఆమోదయోగ్యమైన పాలనా నచ్చి, బోథ్ మండలంలోని పలు ఆదివాసి గ్రామాల ప్రజలు గ్రామ పెద్దలు మంగళవారం బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆదివాసి గ్రామాలకు బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ఏమీ చేయలేదని విమర్శించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఆదివాసి గ్రామాల ప్రజలు కష్టసుఖాలను వారి ఆచార సంప్రదాయాలను, తెలుసుకోవడంతోపాటుగా పల్లెలలో మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటానికి చర్యలు తీసుకుంటున్నరని తెలిపారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వెంటే ప్రజలు ఉంటున్నారని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పిప్పలదారి నుండి సుభాష్ బృందం, కొత్తపల్లి, రేండ్లపల్లి గ్రామస్తులు, కేశవ గూడ, జైతుగుడా, పటేల్స్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న వారిలో ఉన్నారు.

ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగా రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ ఎంపిటిసి కురుమ మహేందర్, సీనియర్ నాయకులు శంషుద్దీన్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బజార్హత్నూర్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కానిందే దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ ఆడిటరియం పనుల పరిశీలన



*నార్నూర్ డిసెంబర్ 31(ప్రజా జ్యోతి )*

మండలంలోని మల్లంగి గ్రామంలో దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ నిర్మిస్తున్న సేవాలాల్ ఆడిటరియం పనులను పంచాయతీ రాజ్ ఎస్ఈ జాదవ్ ప్రకాష్,జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్, పంచాయతీ రాజ్ DE ధర్మేందర్ ఆడే, మాజీ సర్పంచ్ రాజు నాయక్, PRTU మండల అధ్యక్షులు శ్రీనివాస్, రాజ్ కుమార్ TA శ్రీనివాస్, కృష్ణ దిలీప్ లు పరిశీలించారు. తన సొంత ఖర్చులతో ఆడిటరియం నిర్మిస్తున్న ప్రవీణ్ నాయక్ ను అభినందించారు. సమాజ ఆస్తిత్వం కోసం కృషి చేయడం హర్షానియమన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ..కుచలా పూర్ గ్రామ కమిటీ ఎన్నిక



*బోథ్, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి )*

బోథ్ మండలంలోని కుచులా పూర్ గ్రామంలో మంగళవారం ధర్మ సమాజ్ పార్టీ గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు కొండమడుగు గణేష్ మహారాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వివరాలను తెలుపుతూ గ్రామ కమిటీ అధ్యక్షులుగా కారం నరేష్, ఉపాధ్యక్షులు బత్తుల ఆడేల్లు, ప్రధాన కార్యదర్శిగా మాకునూరి సంతోష్, కోశాధికారిగా, బిక్క గోపీచంద్, కార్యదర్శి గా సత్యనారాయణ కమిటీ సభ్యులుగా సింగారపు లక్ష్మణ్ ఎన్నికైనట్లు తెలిపారు. ముఖ్యంగా డి.ఎస్.పి ఎలక్షన్ ఇంచార్జ్ కుందూరు సుధాకర్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బోథ్ మండల ఉపాధ్యక్షులు బిక్క రమేష్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## డెబ్మల్ ఆలయ అభివృద్ధికి కృషి

**ఖానాపూర్ నియోజకవర్గ శాస నసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**





*ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 31, (ప్రజా జ్యోతి )*

ఆదివాసీల ఆరాధ్య దైవం డెబ్మల్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఉట్నూరు మండలంలోని నర్సపూర్–(జే) గ్రామంలోని డెబ్మల్ ఆలయంలో పుష్యమాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆదివాసి గిరిజనులకు పుష్యమాసం అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు.డెబ్మల్ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఆలయ ప్రాంగణంలో షెడ్డు,సోలార్ లైట్లను, త్రాగునీటి కోసం బోర్ ఏర్పాటు చేస్తామన్నారు.గ్రామంలో రోడ్డు, డ్రైనేజీ సౌకర్యం కల్పించడానికి చర్యలు చేపడతామన్నారు.అటవి శాఖ అధికారులతో మాట్లాడి వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు గొప్పవని, ప్రతి ఒక్కరూ తమ సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సపూర్ (జే) గ్రామ పటేల్ ఆత్రం కిషన్, ఆడగూడ గ్రామ పటేల్ అడ జంగు,మాజీ సర్పంచ్ కళావతి విశ్వనాథ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, టీపిసిసి సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ మొహమ్మద్ మొబిన్, దంతనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మొహమ్మద్ షరీఫ్,పంచాయతీ సెక్రటరీ కేతన్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మథిన్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



*బోథ్, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి )*

బోథ్ మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శైలజా మాట్లాడుతూ నూతన సంవత్సరం అంటే కేవలం క్యాలెండర్‌లో ఒక పేజీ మారడం కాదు. అది కొత్త ఆశలకు, కొత్త ప్రారంభాలకు, కొత్త అనుభవాలకు నాంది అని అన్నారు. కొత్త సంవత్సరంలో విద్యార్థులు మరింత కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పిల్లలు ఉత్సాహంతో పాటలకు నృత్యాలను చేశారు. అంతేకాకుండా సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బద్దం పురుషోత్తం రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## గ్రామ ఇందిరమ్మ కమిటీలో జక్క బాపు రెడ్డికి చోటు

*బోథ్, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి )*



బోథ్ మండలంలోని దన్నూరు బి ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలో గ్రామానికి చెందిన యువనాయకుడు జక్క బాపు రెడ్డికి చోటు దక్కింది అని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం బాపు రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలో చోటు లభించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ కమిటీలో చోటు దక్కడానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కృషి ఎంతగానో ఉన్నదని తెలిపారు. అలాగే ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా అర్హులైన నిరుపేదలకు న్యాయం చేసే విధంగా తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే నిజమైన పేదవారికి ఇండ్లు లభించేలా తన వంతుగా సాయ శక్తుల కృషి చేస్తానని చెప్పారు.

## రోడ్డు మరమ్మత్తులు చేయించిన ప్రవీణ్ నాయక్



*నార్నూర్ డిసెంబర్ 31(ప్రజా జ్యోతి )*

మండలంలోని తాడిహడపూర్ నుంచి నార్నూర్ వరకు వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్న విషయం తెలుసుకున్న దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దారావత్ ప్రవీణ్ నాయక్ స్పందించి తన సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తులు చెపట్టారు. రోడ్డు సమస్య పరిష్కారం కొరకు ముందుకు వచ్చిన ప్రవీణ్ నాయక్ కు ప్రయాణికులు, వాహనదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ - బెట్టి ఎలిజీబెత్ 38వ వర్ధంతి సభను విజయవంతం చేయండి

### రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి)**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో జరిగే మానవ పరిణామ శాస్త్రవేత హైమన్ డార్ఫ్ – బెట్టి ఎలిజీబెత్ దంపతుల 38వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క అన్నారు. హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, హైమన్ డార్ఫ్ యూత్ అసోసియేషన్ రాయిసెంటర్ పెద్దలతో కలసి సభకు సంబంధించిన కర పత్రాలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అడవి బిడ్డల జీవన స్థితి గతులను అధ్యాయనం చేయడానికి తమ జీవితాన్ని ధారపోసి ఆదివాసీల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయులు హైమన్ డార్ఫ్ బెట్టి, ఎలిజీబెత్ అని పేర్కొన్నారు. వచ్చే నెల 11న కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మార్లవాయిలో జరిగే హైమన్ డార్ఫ్ – బెట్టి ఎలిజీబెత్ వర్ధంతి సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు మడావి మధురాజ్, జుగ్నక్ ధర్మేందర్, తదితరులు ఉన్నారు.

# శ్రీకృష్ణ చైతన్య స్వామి సంకల్పం ఎంతో గొప్పది

### ఈ విశిష్టమైన యాగంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

### కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి)**

ప్రతిరోజు ఎన్నో పూజలు, దేవతల కళ్యాణాలు జరిపిస్తున్న స్వామి శ్రీకృష్ణచైతన్య వారి సంకల్పం తో గొప్పదని నిత్యం వేలాది భక్తులు పూజారి కార్యక్రమాల్లో పాల్గొని ఈ విశిష్ట మైన యాగంలో పాల్గొని తరించాలని కిసాన్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. లోక కళ్యాణర్థం ఆదిలాబాద్ లోని డైట్ మైదానంలో గత ఏడు రోజులుగా ఆదిలాబాద్ పట్టణంలోని డైట్ కళాశాల మైదానంలో జరుగుతున్న శ్రీకృష్ణ కాలచక్రం అతిరుద్రం విశ్వశాంతి మహాయాగాన్ని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు. యాగం నిర్వహిస్తున్న స్వామీజీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామి ని కలిసి వారి దివ్య ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం అక్కడ నిర్వహిస్తున్న యాగశాల, యజ్ఞశాల, గోశాల, కల్యాణ మండపాన్ని దర్శించుకుని పూజలు చేసారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఏంతో మహిమాన్వితమైన ఇంతటి గొప్ప యాగం ఆదిలాబాద్ లో జరగడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. ప్రతీ రోజు ఎన్నో పూజాది కార్యక్రమాలు, దేవతల కల్యాణలు జరిపిస్తున్న స్వామి కృష్ణచైత్యన్య స్వామి వారి సంకల్పం ఏంతో గొప్పదని అన్నారు. నిత్యం వేలాది భక్తులు పూజది కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, ఇంతటి విశిష్టమైన యాగంలో ప్రతీ ఒక్కరు పాల్గొని తరించాలని కోరారు.

# జనవరి 31 వరకు జిల్లా అంతట 30 పోలీస్ యాక్ట్ 1861: జిల్లా ఎస్పీ

**నిర్మల్ టౌన్ డిసెంబర్, 31 (ప్రజాజ్యోతి)**



నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు ఈనెల 1 నుండి జనవరి 31 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి..జానకి షర్మిల మంగళవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను, జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజేలు వంటివి కూడా ఈ సమయంలో నిషేధమని, నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులని ఎస్పి పేర్కొన్నారు

# ఎస్ఎస్ఎ సిబ్బందికి మద్దతుగా పి డి ఎస్ యు

### ఎస్ఎస్ఎ ఉద్యోగులను ఆదుకోవాలని డిమాండ్

### ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక

**నిర్మల్ టౌన్, డిసెంబర్, 31 (ప్రజాజ్యోతి)**



సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత 22 రోజులు గా నిరసనలు చేస్తునా ఇరోజు పి డి ఎస్ యు ఆధ్వర్యంలో స్థానిక దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలుపుతూ ... ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సింగారి వెంకటేష్ మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షంలో ఉన్నటువంటి రేవంత్ గారు, నాడు ఎస్ఎస్ఎ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని నిరసనలు చేసినప్పుడు వాళ్ళ టెనెట్ లోకి వెళ్లి మద్దతు తెలిపిన ఈయన ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్లను పట్టించుకోవడంలేదని, గత 22 రోజులుగా సమ్మెబాట పట్టిన ఉద్యోగులు ముఖ్యమంత్రి గారికి కనబడటం లేదా అని మండిపడ్డారు. కేజీబీవీల్లో విద్యాబోధన జరగక విద్యార్థులు చాలా నష్టపోతున్నారని, పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ కూడా వచ్చిన ఈ తరుణంలో, ముఖ్యమంత్రిగారు ఇంత మెండిగా వ్యవహరించడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. కస్తూర్బాలో విద్యబోధన జరగడంలేదని, కొండాపూర్ కేజీబీవీ లో రెండు రోజుల క్రితం ఫుడ్ పాయిజన్ అవడం అలాంటివి జరుగుతున్నాయి కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎస్ఎస్ఎ న్యాయమైన డిమాండ్ లను అంగీకరించాలని కోరారు. సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు మరియు నాన్ టీచింగ్ వర్కర్లకు మద్దతుగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు వారి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు వారికి మద్దతుగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే ఎస్ఎస్ఎ లను నిర్లక్ష్యం చేస్తే పిడిఎస్ యు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దయెత్తున ఆందోళనలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు రవి, రాజ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెల్లబోతున్న.. రైతు

### –తేమశాతం పేరుతో సిసిఐ కొర్రీలు

### –పండించిన పంటకు మద్దతు కరువు

### –ఆరుగాలం కష్టపడి పండించిన అన్నదాతకు అన్యాయమేనా?

### –బోథ్ ప్రాంత రైతులపై సిసిఐ చిన్నచూపు

### –బోథ్ ప్రాంత పత్తి ధరలో 100 రూపాయల కోత రైతులకు వాత

### –రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగేపు బోర్రన్న



**బోథ్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)**

బోథ్ మండల కేంద్రంలో మంగళవారం పత్తి నాణ్యత లేదని మద్దతు ధరలో సీసీఐ అధికారులు కోత విదిస్తున్నారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా ఏటెటా పత్తి సాగువిస్తీర్ణం పెరుగుతుందని తెలిపారు. అలాగే ఈ ఏడాదిలో ఆదిలాబాద్ జిల్లాలో 4 లక్షల 22 వేల పైగా ఎకరాలలో సాగుచేస్తున్నారని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 10 లక్షల ఎకరాలలో సాగుచేస్తున్నట్లు వ్యవసాయశాఖ రిఫోర్ట్ ఇచ్చినట్లు చెప్పారు. అయినా పంట కొనుగోలు ప్రారంభంలో తేమ ఎక్కువుగా ఉందని మద్దతు ధరలో కోత పెట్టిన సంగతి అందరికి తెలిసిందే. కానీ ప్రస్తుతం పత్తి నాణ్యత లేదంటూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే ఒక క్వింటాల్ కి ఆదిలాబాద్ లో 50 రూపాయలు, బోథ్ లో 100 రూపాయలను తగ్గిస్తూ సీసీఐ అధికారులు, మార్కెట్ అధికారులకీ లెటర్ కూడా ఇచ్చినట్లు తెలిపారు. నూతన సంవత్సరం జనవరి రెండో తారీకు నుండి పత్తి నాణ్యత 8 శాతం ఉంటే ఒక క్వింటాల్ కి ధర 7471 రూపాయలకు కొనుగోలు చేస్తామని అనడం తో రైతులకు ఏ పంటలోనైనా ఎప్పుడు చూసిన నష్టపరిచే విధానమే అవలంబిస్తున్న సందర్భం కనిపిస్తోంది అని విమర్శించారు. ముఖ్యంగా పింజా పొడువు మొదటగా 30.5 ఎం ఎం ఉండేది కానీ ప్రస్తుతం పింజాపొడువు తగ్గుదల ఉండడంతో ధరలో కోత విదిస్తున్నారని, మొదటగా పత్తి నాణ్యత ఉంటే ధరలో కూడా రిమీనింగ్ బ్యాలెన్సీ కలపాలి కానీ పత్తి నాణ్యత లేదని ధరలో కూడా వివక్షత చూపిస్తున్నరని సీసీఐ అధికారులు ఇప్పటికైనా పత్తి నాణ్యతను బట్టి కొనుగోలు చేసి రైతులకి ధర తగ్గకుండా చూడవలసిన అవసరం ఉందని అయన అన్నారు. అంతేకాకుండా ఆరుగాలం ప్రశ్నించి పండించిన పంటకు మద్దతు ధర లేక పత్తి రైతు తెల్లబోతు విలవిల్లాడుతున్నారని, ఇకనైనా సిసిఐ మేలుకొని ఈ ప్రాంత రైతులకు మద్దతు ధర లభించే విధంగా చొరవతీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి, శుభాస్, బాలాజీ, సుధాకర్, గోపి ధన్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి





## ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కుష్బూగుప్త

*ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి)*

ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాల ని ఐటిడిఎ పిఓ కుష్బుగుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం ఉట్నూర్ మండలంలోని ఆశ్రమ పాఠశా ల, (టిడబ్లుపిఎస్) హస్నాపూ ర్, రాంపూర్(కె) అంగన్వాడీ సెంటర్ ను పిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు . టిడబ్లుపిఎస్ రాంపూర్ పాఠాశాల కు కాలిన డకన వెళ్తూ మార్గ మద్యంలో పత్తి ఏరుతున్న రైతులతో ము చ్చటించి వ్యవసాయ సాగు గురించి అడిగి తేలుసుకున్నారు రాంపూర్ పాఠశాల అంగన్వా డీ సెంటర్ లు మూసి ఉండ డంతో సిబ్బంది పై అగ్రహించా రు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనం పై అధి కారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యా యుల అటెండెన్స్, స్టాక్ రిజి స్టార్లను పరిశీలించారు.ఈ సం దర్భంగా పిఓ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ డైట్ మెనూ ప్రకారం పోషక విలువ లు గల పచ్చి ఆకు కూరగాయ ల ఆహారాన్ని, మొవా లడ్డు, గుడ్లు, పాలు రాగి మాల్టా అందించాలన్నారు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధ న చేయాలనీ అన్నారు. నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేప ట్టాలని సూచించారు. ప్రతి రో జు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రం గా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. అనంత రం తరగతి గదిలో విద్యార్థు లకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి వి ద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఔషధాల రిజిస్టార్ పరిశీలించి ఔషధాలు ఎల్లప్పుడూ అందు బాటులో ఉండేలా చూడాలని తెలిపారు..ఏమైనా మరమ్మతులు ఉంటే తమకి తెలియ జేయాలనీ అన్నారు.దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మ లేరియా వంటి వ్యాధులు ప్రబ లకుండా, వసతి గృహ పరిసరాలలో పరిశుభ్రత పాటించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 18 మందికి పోలీసు పథకాలు

### ఇద్దరికీ ఉత్తమ సేవ, 16 మంది కి సేవ పథకాలు

*ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి)*

నూతన సంవత్సరం సందర్భం గా రాష్ట్ర ప్రభుత్వం సేవా, ఉ త్తమ సేవా పథకాలను విడుదల చేసింది. ఈ పథకాలు అందుకోనున్న అధికారులను జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందనలు తెలి యజేశారు. పోలీసు వ్యవస్థ నందు విధినిర్వహణలో ఉత్త మ ప్రతిభ కనబరిచి, విధుల నందు అంకితభావం, క్రమశిక్షణతో అహర్నిశలు పోలీసు వ్య వస్థకు పాటుపడిన వారికి తగి న ప్రతిఫలం లభిస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

**ఉత్తమ సేవ పథకాలను పొందిన అధికారులు.**

1) సలాం దిలీప్, ఏఎస్ఐ ఉట్నూర్, 2) సయ్యద్ అన్వర్ ఉల్ హక్, డి ఎస్ బి ఎస్ ఐ,

**సేవా పథకం పొందిన అధికారులు.**

1) సిహెచ్ నాగేందర్, ఉట్నూర్ డి.ఎస్.పి. , 2) కె ఆర్ సురేందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి., 3) ఎస్ శేషారావు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, అటాచ్డు నిజామాబాద్., 4) జి గౌరయ్య, ఏ ఆర్ ఎస్ ఐ, ఎ ఆర్ అదిలాబాద్., 5) రాథోడ్ మారుతి, ఏఎస్ఐ, నేరడిగొండ., 6) జె గున్వంత్, ఏఆర్ఎస్ఐ, ఏ ఆర్ ఆదిలాబాద్., 7) పి గోవిందరావు, ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ అదిలాబాద్., 8) రాథోడ్ భరత్, హెడ్ కానిస్టేబుల్ డిటిసి., 9) బి సంతోష్ హెడ్ కానిస్టేబుల్ డిసిఆర్బి., 10) జె భారతి, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్, డబ్ల్యూపీఎస్., 11) బి గంగారెడ్డి, గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్., 12) ఎం దేవిదాస్, రూరల్ పోలీస్ స్టేషన్., 13) ఎస్ సీతారామరాజు, ఏ ఆర్ కానిస్టేబుల్., 14) ఎం భూమన్న, ఏఆర్ కానిస్టేబుల్., 15) ఎస్ స్వామి, జైనథ్ పోలీస్ స్టేషన్., 16) సిహెచ్ దేవిదాస్, డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్ ఆదిలాబాద్. గా వివరించారు.

## రైతుల ఖాతాలలో 95 కోట్ల 24 లక్షల రూపాయలు జమ

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



*నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):*

ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 95కోట్ల 24లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 317 కొనుగోలు కేంద్రాల ద్వారా 78 వేల 741 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో ( 28 వేల 982 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 8 వేయి 169 మంది రైతుల ఖాతాలలో 95కోట్ల 24లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 24 రైస్ మిల్లులకు సి.ఎం. ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 147 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి చేసి మూసి వేయడం జరిగిందని తెలిపారు.

## ఆదర్శ ఆమ్మకు ఘనంగా ఉద్యోగ విరమణ వీడ్కోలు

*నస్పూర్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):*

సింగరేణిలో ఉద్యోగం చేస్తూనే పిల్లలను ఉత్తమంగా తీర్చిదిద్దడంలో తన కర్తవ్యాన్ని నెరవేర్చిన దుర్గం సారమ్మను ఘనంగా సన్మానించారు. మంగళవారం రామకృష్ణపూర్ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ పదవి వీరమణ చేసిన సందర్భంగా సింగరేణి ఆఫీసర్లు, తోటి కార్మికులు ఘనంగా సన్మానించారు. పిల్లల చిన్నతనంలోనే తన భర్త చనిపోవడంతో తను కుంగిపోకుండా ధైర్యంగా జీవనం కొనసాగిస్తూ, జీవితంలోని ఆటుపోట్లను జయించి పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలని తపనతో వారిని ఉన్నత చదువులు చదివించి వారికి మంచి భవిష్యత్ అందించిన మాతృమూర్తి ఆమె. సారమ్మకు మూగ్గురు కూతుళ్లు, ఇద్దరు అబ్బాయిలు, పెద్దమ్మాయికి చిన్నతనంలోనే వివాహం చేశారు. రెండో అమ్మాయి విజయ మంచిర్యాల కలెక్టరేట్ లో రెవెన్యూ డిపార్ట్మెంట్ లో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుంది, మూడో అబ్బాయి కృష్ణ సీసీసీ లోని ఆంధ్ర బ్యాంక్ లో అకౌంటెంట్గా విధులు నిర్వహిస్తున్నాడు. నాలుగో అబ్బయి మహేందర్ కాగజ్ నగర్ లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. ఐదో అమ్మాయి లక్ష్మీ చదువుపై శ్రద్ధ లేకపోవడంతో గృహిణిగా ఉంది, తండ్రి లేకపోయిన కృంగిపోకుండా పిల్లలకోసం ఎంత కష్టమైన భరించి తండ్రి వారిని ఉన్నంత స్థానంలో నిలిపిన సారమ్మను పలువురు అభినందించారు.



1992లో ఉద్దోగంలో చేరి అప్పటి నుండి నేటి వరకు సుమారు మూడు దశాబ్దాల పైన ఎటువంటి రిమార్క్ లేకుండా ఉద్యోగం చేయాడం గోప్పవిషయమని పలువురు అబినంధించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. డిసెంబర్ 31 ఘనంగా సన్మానిస్తున్న ఆసుపత్రి సిబ్బంది చారలమ్మ సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని పలువురు కోరారు.

## పోతరాజుల తిరుపతి దివ్యభారతికి పుత్రుడు జన్మించిన సందర్భంగా సాయి భోజన్




*బెల్లంపల్లి, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)*

పోతరాజుల తిరుపతి దివ్యభారతి దంపతుల కుటుంబంలో వారసుడిగా ఏకైక పుత్రుడు డిసెంబర్ 26 గురువారం రోజున జన్మించిన సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు పోతరాజుల తిరుపతి కుటుంబీకుల ఆర్థిక సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ –రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం–అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ సేవకులు ఈగురపు భాస్కర్, కాడపాక మహేందర్ ఎస్ డి షాహిన్ ఎస్.కె పర్వీన్ ఆరుట్ల మౌనిక, మరియు దాతలు పోతరాజుల తిరుపతి దివ్యభారతి పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక

*బెల్లంపల్లి, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)*



నవంబర్ 30 నుండి డిసెంబర్ 2 వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లా లో జరిగిన ఎస్ జీ ఎఫ్ అండర్ 14 టచ్ రగ్బీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన మహాత్మా జ్యోతి భ పూలె గుడిపేట విద్యార్థి సుర అజయ్ కుమార్ ని మంచిర్యాల జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు చిట్ల సత్యనారాయణ అభినందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాలా ద్వారా ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, శారీరకంగా మానసికంగా దృఢగా తయారవతరని వారు తెలిపారు, జనవరి 1 నుండి 3 వ తేదీ వరకు బీహార్ లో జరిగే జాతీయ స్థాయి రగ్బీ పోటీలలో పాల్గొంటాడని అసోసియేషన్ కార్యదర్శి అవునూరి మహేష్ తెలిపారు.

## రాంపూర్ తిమ్మాపూర్ గ్రామాలకు నీరు అందేలా చూడాలి

*జన్నారం డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)*



జన్నారం, కడెం, కెనాల్ 22వ నెంబర్ డిస్ట్రిబ్యూటర్ నుండి రాంపూర్, తిమ్మాపూర్ గ్రామాలకు సాగు నీరు అందేలా చూడాలని మాజీ సర్పంచ్ జాడి గంగాధర్ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం సమర్పించారు. సింగరాయపేట చెరువుకు నిరంధించ చేతూము పగల గొట్టి పెద్ద పైపులు వేయడంతో నీరంతా సింగరాయపేట చెరువులోకి వెళ్లి రాంపూర్, తిమ్మాపూర్ గ్రామాలకు సాగు నీరు అందడం లేదని దాంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అందువలన అధికారులు వెంటనే స్పందించి తూము మరమ్మత్తులు చేయించి రాంపూర్, తిమ్మాపూర్ గ్రామాలకు రబీ పంటకు సాగునీరు అందేలా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## జనవరి 3, 2025న బహిరంగ విచారణ

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):** షెడ్యూల్డ్ కులముల ఉప వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమీషన్ ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి డా! జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో జనవరి 3, 2025 రోజున ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బహిరంగ విచారణ నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా (ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్) ప్రజల అభిప్రాయాలను బహిరంగ విచారణలో స్వీకరించడం జరుగుతుందని, జనవరి 3, 2o25న ఉదయం 11 గం॥ల నుండి మధ్యాహ్నం 2 గం!॥ల వరకు జరుగనున్న బహిరంగ విచారణలో జిల్లాలోని అన్ని ఎస్.సి. కులాల సంఘాల ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ అమూల్యమైన అభిప్రాయాలు, వినతులు సమర్పించవచ్చని తెలిపారు.

## గుడిసెలు తొలగించిన అటవీ అధికారులు



**జన్నారం, డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి)** జన్నారం అటవీ డివిజన్ పరిధిలోని తాళ్లపేట రేంజ్లోని తపాలాపురం సమీప అటవీ భూముల్లో వేసిన గుడిసెలను తొలగించినట్లు ఎఫ్డార్ సుష్మారావు తెలిపారు. అటవీ భూముల్లో ఎవరైనా అక్రమంగా గుడిసెలు వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నిర్లక్ష్యం- ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సస్పెండ్



**జన్నారం, డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి)** జన్నారం,కవ్వాల – పులుల అభయారణ్యంలోని జన్నారం రేంజు పైడిపల్లి ఫారెస్ట్ బిట్ ఆఫీసర్ సయ్యద్ తన్వీర్ పాషాను అధికారులు నేడు సస్పెండ్ చేశారు.. విధు నిర్లక్ష్యం వహించారనే అభియోగంతో త ను సస్పెండ్ చేస్తూ మంచిర్యాల డీఎస్ఓ శివ్ ఆశిష్ సింగ్ ఆదేశాలు జారీ చేశారు... తాళ్లపేట రేంజర్, జన్నారం ఇంచార్జి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వి.సుష్మారావు ఈ సస్పెండ్ ను ధృవీకరించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఊహించని తీర్పు



**రామకృష్ణాపూర్, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):** రామకృష్ణపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు నిర్వహించారు. త నిఖీల లో మద్యం సేవించి వాహనలు నడిపి పట్టుబడిన 8 మందిని సోమవారం న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. వారంతా మూడు రోజుల పాటు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో పారిశుద్ధ్య పనులు చేయాలని న్యాయమూర్తి ఉపనిషద్విని తీర్పు ఇచ్చారు.

# వార్షిక తనీఖీల్లో భాగంగా బెల్లంపల్లి ఏసిపి కార్యాలయంను తనిఖి చేసిన సిపి





**బెల్లంపల్లి, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి)** వార్షిక తనీఖీల్లో భాగంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి ఏసిపి కార్యాలయం రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి తనీఖీ చేశారు. తనీఖీ లో భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్ కి ఏసీపీ మొక్కను అందజేసి స్వాగతం పలకారు. సాయుధ పోలీసులు చేసిన గౌరవ వందనం స్వీకరించి అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయమునకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును సీపీ ఏసీపీ రవి కుమార్ ని అడిగి తెలుసుకొవడంతో పాటు, పెండింగ్ లో వున్న ఎస్సీ ఎస్టీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ `డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ...శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, నేరాల కట్టడి కొసం అధికారులు సమిష్టిగా సమన్వయము తో మరింత శ్రమించడంతో పాటు, ప్రోయాక్టీవ్ పోలీసింగ్ ఉండాలి. నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని, చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని నూతన సంవత్సరం లో నేరాల నియంత్రణ, కట్టడికి ముందస్తు ప్రణాళిక తో ఉండాలని క్రైమ్ రేట్ ఇంకా తగ్గించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలని ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ సూచించారు. ఈ తనీఖీలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫజాలోద్దీన్, తాండూర్ సీఐ కుమారస్వామి, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది

## పోలీస్ కమీషనర్ ఐపిఎస్ ఎం. శ్రీనివాస్







**బెల్లంపల్లి, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో హెడ్ కానిస్టేబుళ్లు గా పని చేస్తూ ఎఎస్ఐ గా పదోన్నతి పొందిన 03 మంది అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) వారిని అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ గారు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, సుందర్ రావు, ఎ ఓ శ్రీనివాస్ , ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, సంపత్, లు సూపరింటెంట్స్ ఇంద్రసేనారెడ్డి, మనోజ్ కుమార్, సంధ్య , రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి లు పాల్గొన్నారు.



# సంతోషాకరమైన వేడుక .. విషాధ ఘడియ కాకూడదు

## ఈ సంత్సరం ప్రమాదం జరిగితే ప్రతి సంత్సరం విషాదమే



**కౌటాల, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి )**

కౌటాల సర్కిల్ వ్యాప్తంగా కౌటాల, చింతలమానేపల్లి , బెజ్జూర్ మండలంలో అడుగడుగునా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తాం..., మద్యం తాగి వాహనాలతో రోడ్లమీదికి ఎట్టిపరిస్థితుల్లోనూ రాకండి.. స్నేక్ డ్రైవింగ్ చేయడం, అర్ధరాత్రి ఆరుబయట వేడుకలకు అనుమతులు లేవు.. ఎక్కువ మంది వ్యక్తులు గుమ్మిగూడటం నిషేధం అని మరిచిపోకండి.... ఆరుబయట ప్రదేశాలలో డిజేలు, ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంలను వినియోగించకండి.. గుంపులు, గుంపులుగా చేరి రోడ్లపై కేకలు వేస్తూ అల్లరి చేయడం, కేకలు పెడుతూ వాహనాలపై తిరగడం మండలంలో పూర్తిగా నిషేధం.. డిసెంబర్ 31వ తేదీన సాయంత్రం ఐదుగంటల నుంచే కౌటాల సర్కిల్ పోలీస్ గస్తీ ముమ్మరంగా ఉంటుంది..., అనవసరంగా నూతన సంవత్సర వేళ కొత్త చిక్కులు కొని తెచ్చుకోకండి... అల్లర్లకు పాల్పడితే అస్సలు ఉపేక్షించం..., చర్యలు తీవ్రంగా ఉంటాయి.., మరిచిపోకండి... మీ..పిల్లల కదలికల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా దృష్టి పెట్టండి....,మీ...పిల్లల భవిష్యత్తు మీ.. చేతిలోనే ఉంటుందని మరువకండి...

# ఆకస్మిక తనిఖీ చేసిన డిపిఓ వెంకటేశ్వరరావు





**బెల్లంపల్లి, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి )**

మంచిర్యాల జిల్లా ; తాండూర్ గ్రామపంచాయతీని జిల్లా పంచాయతి అధికారి శ్రీ. డి. వెంకటేశ్వర్ రావు ఆకస్మిక తనిఖీ చేసారు. తనికిలో భాగంగా గ్రామ పంచాయతికి సంభందించిన పలు రికార్డులను పరిశీలించారు. పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపియ్యలని అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లను సర్వే వేగవంతం చేసి, త్వరగా పూర్తిచేయాలని మరియు ఇంటి పన్నుల వసూలు 100% పూర్తి చేయాలనీ పంచాయతి కార్యదర్శికి పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారి / ఎంపీడీవో పి. శ్రీనివాస్ . మండల పంచాయతి అధికారి జి. అనిల్ కుమార్,పంచాయతి కార్యదర్శి డి. దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి ):**

రామకృష్ణాపూర్ పట్టణంలోని బిలాల్ మస్జీద్ నందు 2025 సంవత్సర శాంతి మార్గం క్యాలెండర్ ను ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ముస్లిం మత పెద్దలు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మతపెద్దలు మాట్లాడుతూ దేశంలో శాంతి సౌభ్రాతృత్వంతో కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జీవనం గడపాలని అన్నారు. ఒక మతం వారు ఇంకొక మతాన్ని గౌరవిస్తూ ముందుకు సాగాలని క్యాలెండర్లో ప్రచురణ చేయడం జరిగిందన్నారు. గత పది సంవత్సరలుగా బిలాల్ మస్జీద్ మోజాన్ పాషా తన స్వంత డబ్బులతో క్యాలెండర్ ను ప్రచురణ చేసి ముస్లిం సోదరులకు సమాజంలో అన్నివర్గాల వారికి అందజేయడం గొప్ప విషయమని కొనియాడారు.పట్టణ ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలియజేసి యువత పదార్థాలకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని తెలిపారు.ఈకార్యక్రమంలో అబ్దుల్ అజీజ్,




ఆర్కెపి ముస్లిం మైనారిటీ ప్రెసిడెంట్ ఆఫ్జల్ బిలాల్,మస్జీద్ సదర్ ఆరీఫ్, ,ఖాజాషరీఫ్ పాషా, ఖాజా భాయ్, అంకుష్, ఇమ్రాన్, నూరుద్దీన్, తహర్, అన్వర్ షఫీ, ఖాదర్, సమ్రాన్, మేరాజ్ , అలీమ్ పాషా, ముస్లిం మత పెద్దలు, ఇమాంలు, అబ్దుల్ అజీజ్, తాబోద్దీన్ పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపకండి







## తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్

**బెల్లంపల్లి, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి )**

నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అండర్ బ్రిడ్జి ఐబి చౌరస్తా, శనివారం అంగడి బజారు ప్రధాన కూడళ్ల వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడవద్దని సూచించారు ,తాగి వాహనం నడిపితే వాహనం సీజ్ చేయటం జరుగుతుంది అని అన్నారు.

# డాక్టరేట్ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం





**రామకృష్ణాపూర్, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి ):**

రామకృష్ణపూర్ పట్టణానికి చెందిన కంభగోని సుదర్శన్ గౌడ్, యోగా శిక్షకులు ముషిని వెంకటేశ్వర్లు కు ఇటీవల గౌరవ డాక్టరేట్ అవార్డును కైవసం చేసుకున్నందుకు గాను మంగళవారం కోదండ రామాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సామాజిక సేవలో విశేష సేవలు అందించినందుకు గాను కంభగోని సుదర్శన్ గౌడ్, ప్రతిరోజు 108 సూర్య నమస్కారాలు చేసినందుకు యోగ విభాగంలో ముషీని వెంకటేశ్వర్లు కు ఇంటర్నేషనల్ కల్చరల్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీకి సంబంధించిన హానరరీ గౌరవ డాక్టరేట్ అవార్డును వారు అందుకోవడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా వేడుకలు నిర్వహించుకోవాలి

## మాదారం ఎస్ఐ సౌజన్య




**బెల్లంపల్లి, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి )**

తాండూరు మండలం మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణ నిర్వహించుకోవాలని మాదారం ఎస్సై సౌజన్య తెలిపారు, ఈ సందర్భంగా ఎస్సై సౌజన్య మాట్లాడుతూ విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు, మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమన్నారు, వాహనాలు ఇష్టానుసారంగా నడుపుతే కేసులో నమోదు చేయడంతో పాటు జైలు శిక్ష విధించబడుతుంది అన్నారు.